మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024
పేజీలు 8

## ఆరు గ్యారంటీల కోసం
# ప్రభుత్వం చర్యలు చేపట్టింది
### - అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్



**నారాయణపేట మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లాలో అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. గురువారం మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన కంప్యూటర్ ఆన్లైన్ అడిగి తెలుసుకున్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
# వందశాతం ఫలితాలకు చర్యలు
### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాదించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు పదవ తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పర్యవేక్షణ, తదితర అంశాలపై డిఈఓ, ఎంఈఓ లు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు ఉన్న పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఫలితాలు 100% వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారిగా పాటశాలలు ఏ స్థాయిల్లో ఉన్నాయని, 10 వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగు పరచడానికి ఏమేమి చేస్తునారు, స్లిప్ టెస్ట్ లు ఎన్ని పెట్టారు ఎంతమంది హాజరయ్యారు వారికి వచ్చిన మార్కులు ఎన్ని, స్కూలు వారిగా మండలాల వారిగా లిస్ట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, ముఖ్యమైన పాట్యంశాల పై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల బోధన



విషయంలో సబ్జెక్టు టీచర్ల పాత్ర కీలకమన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. సబ్జెక్టు టీచర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో టీంగా పనిచేస్తే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ ఇంచార్జ్ ఇందిర, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఎస్తేర్ రాణి, మండల విద్యాధికారులు ,సెక్టార్ ఆఫీసర్లు, , తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టు
# తెలంగాణ హక్కు
### - రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు తెలంగాణ హక్కు అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా కొత్తకోట లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం హైదరాబాద్ నుండి కొత్తకోట వెళుతూ మార్గ మధ్యంలో జడ్చర్ల మండలం ,రంగారెడ్డిగూడ లో ఉన్న జడ్చర్ల శాసనసభ్యులు జె.అనిరుద్ రెడ్డి మంత్రిని తన నివాసానికి ఆహ్వానించగా మంత్రి కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు తెలంగాణ హక్కు అని, రాష్ట్రం ఈ హక్కును వదులుకునేందుకు సిద్ధంగా లేదని అన్నారు.

మిగతా 2లో

# ఉపాధి కూలీల డబ్బులు ఇప్పించండి మహాప్రభు
## - ఏడు వారాల డబ్బులు వచ్చినా పోస్ట్ ఆఫీస్‌లో ఇవ్వని అధికారులు
## - లబోదిబోమంటున్న ఉపాధి కూలీలు






**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలుగా గ్రామాలలో పనిచేసిన ఉపాధి కూలీలకు వారి వారి అకౌంట్లో డబ్బులు పడిన అధికారులు మాత్రం డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారని సుల్తానాపురం గ్రామానికి చెందిన కొంతమంది ఉపాధి కూలీలు లబోదిబోమంటున్నారు. గురువారం రోజు సుల్తానాపురం గ్రామానికి చెందిన కొంత మంది కూలీలు తాము పనిచేసిన ఉపాధి హామీ పథకంలో మా యొక్క కూలి డబ్బులు ఏడువారాలకు సంబంధించిన డబ్బులు వచ్చాయని అల్లంపూర్ పోస్ట్ ఆఫీస్ లోని మా యొక్క అకౌంట్లో డబ్బులు పడ్డాయని అకౌంట్లో డబ్బులు తీసుకువెళ్లడానికి పోస్ట్ ఆఫీస్ కి వెళ్ళగా పోస్ట్ ఆఫీస్ అధికారులు మాత్రం ఇప్పుడే డబ్బులు ఇవ్వమని పై అధికారులు ఆదేశాల మేరకు డబ్బులు ఇవ్వవద్దని ఆదేశాలు వచ్చాయని ఉపాధి కూలీలకు పోస్ట్ ఆఫీస్ అధికారులు విస్తూ పోయే మాటలు సమాధానం కూలీలకు చెప్తున్నారని కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ముందే ముక్కిడి వాటిలో పా ర్షం అన్నట్లు చందంగా నెలల తరబడి ఉండి లేక చాలు చాలని బ్రతుకులతో ప్రభుత్వం కల్పించిన ఉపాధి హామీ కూలీల పనులు చేస్తే నెలల తరబడి ఉండి మా అకౌంట్లలో ఉపాధి హామీ డబ్బులు పడ్డాయని అట్టి డబ్బులు కూడా తీసుకోవడానికి అధికారులు మాకు ఇవ్వడానికి చాలా ఇబ్బందులు చేస్తున్నారని లేనిపోని సమాధానాలు చెప్తున్నారని కూలీలు లబోదిబోమంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ ఆఫీస్ లలో సర్వర్ పని చేయడం లేదని లేనిపోని సమాధానాలు చెబుతూ వచ్చిన ఏడు వారాల డబ్బులు ఇవ్వడంలో పోస్ట్ ఆఫీస్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని వెంటనే మా యొక్క డబ్బులు ఇప్పించాలని కూలీలు వెంకటరమణ మరి కొంతమంది అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అల్లంపూర్ ఉపాధి హామీ ఏపీఓ రాజును వివరణ కోరగా కూలీలకు అకౌంట్లో డబ్బులు పడ్డాయి వారికి పోస్ట్ ఆఫీస్ అధికారులు తక్షణమే ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నది. ఈ విషయంపై జోగులాంబ గద్వాల జిల్లాలోని జిల్లా పోస్ట్ మాన్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

## తెలంగాణ హక్కు

(మొదటిపేజీ తరువాయి)

అన్ని రకాలుగా రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. జడ్చర్ల శాసనసభ్యులు జె.అనిరుద్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డిలు మంత్రి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున మంత్రికి బొకేలు, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

## ఫోన్ చోరీ, 3గంటలో రికవరీ



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని హిందుపూర్ గ్రామానికి చెందిన కున్సీ రాఘవేంద్ర తండ్రి బాబు మొబైల్ ఫోన్ చోరీకి గురయ్యిందని గురువారం పోలిస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ నవీద్ ఆదేశాలతో ఎఎస్ఐ సురేందర్ బాబు ఫోన్ ట్రేస్ చేసి 3గంటలోనే చోరికి గురైనా ఫోన్ ను ట్రేస్ చేసి పిర్యాదుదారునికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సురేందర్ బాబు, కానిస్టేబుల్ రామస్వామి, పాల్గొన్నారు.

## చిరుత పులి దాడి వ్యక్తికి గాయాలు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలం మందిపల్లి గ్రామం బడుగు కురుమూర్తి రాత్రి సమయంలో ద్వీచక్ర వాహనంపై ఈర్లగుట్ట దగ్గర పొలానికి వెళ్తుంటే మార్గమధ్యంలో పంట పొలాల పొదల నుంచి వచ్చి వ్యక్తిపై దాడి చేయడం జరిగింది. ఈ క్రమంలో బడుగు కురుమూర్తి కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు వచ్చి కాపాడారు. మూడు రోజుల కిందట ఒక లేగా దూడను చంపి తినడం జరిగిందని చెప్పారు ఇప్పటికైనా అడవి శాఖ అధికారులు స్పందించి చిరుత పులి జాడలు తెలుసుకొని రైతుల పాడి పశువులను కాపాడాలని ఆ గ్రామ రైతులు కోరారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందించిన అలంపూర్ పోలీసులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఇటీవల తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు గురువారం రోజు అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో ముగ్గరికి సెల్ ఫోన్లను అందజేశారు. అల్లంపూర్ ఎస్సై ఏ .నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం గతంలో తమ సెల్ ఫోన్ లను వివిధ కారణాలతో పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు గురువారం రోజు అలంపూర్ పోలీస్ స్టేషన్ లోని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాధితులకు తమ సెల్ ఫోన్ లను అందజేశారన్నారు. సరిత ,నవీన్ కుమార్ ,శీను ,ముగ్గురు బాధితులకు వారి వారి మూడు సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందని ఎస్ఐ అన్నారు. ఎవరైనా బాధితులు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్న ఎడల సరైన ఆధారాలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారి సెల్ఫోన్లను రికవరీ చేసి అందజేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణలో 15 ఎంపీ సీట్లు సాధిస్తాం

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలకు గాను 15 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నివాసంలో గురువారం మీడియాతో రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి శ్రీకారం చుట్టిన న్యాయ్ యాత్రలో భాగంగా కొత్తకోటలో నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్ కు వెళుతున్న మంత్రి మార్గమధ్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. పాలమూరు ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమన్నారు. పాలమూరు నుంచి ఎంపీగా గెలుపొందిన మాజీ సీఎం చంద్రశేఖర రావు పాలమూరు ప్రజలను పట్టించుకోలేదన్నారు. కృష్ణ,గోదావరి, నీటి పంపకాలలో కూడా రాష్ట్రానికి అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదని అప్పుడే ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ రవి నాయక్ ,ఎస్పీ హర్షవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మరికల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన కంప్యూటర్ ఆన్లైన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ పావని, మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరుల అధికారులు పాల్గొన్నారు.

## గావ్ చలో అభియాన్ కార్యక్రమం పై పోస్టర్ విడుదల



**గోపాలపేట మేజర్‌న్యూస్:** బిజెపి మండలాధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం పోస్టర్ను విడుదల చేశారు ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో పటికి తీసుకెళ్ళేందుకు గావ్ చలో అభియాన్ కార్యక్రమం ద్వారా తీసుకువెళ్లాలని తెలిపారు మండలంలో నూతన అధ్యక్షుని ఎంపిక కొరకు అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సాగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్ మాధవరెడ్డి తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు అశోక్ రెడ్డి తతలున్నారు.

## పాఠశాల వంటగదిలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు

**కోయిలకొండ మేజర్ న్యూస్:** కేశావాపూర్ గ్రామపంచాయతీలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన వంటగదిలో మంటలు మండిపోయాయని మాజీ సర్పంచ్ బత్తుల మొగులయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, రాత్రి 12 గంటలకు మంటలు రావడంతో గ్రామపంచా యతీ సిబ్బంది గమనించి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ లైన్ మెన్ ఎల్ సి తీసుకొని మంటలు ఆర్పడం జరిగిందని తెలిపారు. ఈ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో రెండు సింగిల్ ఫేస్ స్టార్, కేబుల్ వైర్లు, నోటు బుక్స్ ,పాఠ్య పుస్తకాలు, బేచీలు , బోర్డ్స్ ఇతర సామాగ్రి రెండు పెట్టెలు పూర్తిగా కాలిపోవడంతో లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా పౌరసంబంధాల శాఖ నూతన అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలను చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న జై కిరణ్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఇన్చార్జి డిపిఆర్ఓ సీతారాం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇప్పటివరకు నాగర్ కర్నూలు జిల్లా ఇంచార్జ్ పౌర సంబంధాల అధికారిగా పనిచేసిన పి సీతారాం బాధ్యతలను అప్పగించి నాగర్ కర్నూలు జిల్లా అదనపు బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిపిఆర్ఓ సీతారాం ను శాలువా పూల మొక్కలతో సత్కరించారు. ఏపీఆర్ఓ టి యాదగిరి, కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, వెంకటయ్య, పాష అను తరుణ్ శ్రీనివాసులు ఎల్లయ్య చేన్నమ్మలు స్వాగతం పలికారు.

## మీటర్ రీడర్స్ సమస్యలపై సీజీఎంకు వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరిం చాలంటూ విద్యుత్ శాఖ సీజీఎం చక్రపాణికు గురువారం గద్వాల విద్యుత్ మీటర్ రీడర్స్ వినతిపత్రం అందించా రు. గద్వాలకు విచ్చేసిన విద్యుత్ శాఖ సిజిఎం ను కలిసి తమ సమస్యలపై ఏకరువు పెట్టారు. విద్యుత్ శాఖలో గత 20 ఏళ్లుగా పని చేస్తున్న మీటర్ రీడర్స్ కు న్యాయం చేయాలని కోరారు. గృహజ్యోతి స్కీం కింద మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, రేషన్ కార్డ్ నెంబర్ ఎంటర్ చేయడంలో మీటర్ రీడర్స్‌కు పనిభారం పెరిగిందన్నారు. మేం కరోనా సమయంలోను సేవాలందించమని, కానీ మాకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. మీటర్ రీడర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిజిఎం చక్రపాణి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల శాసనసభ్యులు, బండ్ల కృష్ణమెహన్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ పుష్పగుచ్చం ఇచ్చి కేక్ ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు, కార్యవర్గం, టౌన్ యూత్ అధ్యక్షుడు, కార్యవర్గం ఆలయం కమిటీ డైరెక్టర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధినామ సంవత్సర నూతన పంచాంగ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** వీరశైవ జంగమ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ నందుల మఠం శశిభూషణ సిద్ధాంతి వీరశైవ ఆగమ సలహాదారులు చే గుణించబడిన శ్రీ కొలను భారతి పంచాంగంను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కరకమలములచే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ వేదమంత్రొచ్చారణ చే విశేషా ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని గోసంపద పెరగాలని యువతి యువకుల సన్మార్గంలో నడవాలని ఆధ్యాత్మిక భావంతో ధర్మపరంగా శాంతియుతంగా జీవించాలని రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కోరుతూ దేవరకద్ర ప్రజాభవన్ లో ఉమ్మడి జిల్లా వీరశైవ జంగమ అర్చక పురోహిత సంఘం మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం అధ్యక్షులు కన్మనూరు సురేష్ శాస్త్రి, సర్వేశ్వర్ శాస్త్రి, గోపన్ పల్లి మఠం సురేష్ శాస్త్రి, రవిశంకర్ శాస్త్రి, నటరాజ్ శాస్త్రి, అనిల్ పంతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : యంపిడివో గీతాంజలి



**లింగాల ,మేజర్ న్యూస్:** చేతివృత్తులు, కులవృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని యంపిడివో గీతాంజలి సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ 18 సంప్రదాయ వృత్తులకు చెందిన కులవృత్తులు, కళాకారులు, హస్తకళాకారులు విశ్వకర్మ, దోభీ, నాయిని బ్రాహ్మణ,కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేద, మేదరి, ఉప్పర్, మొచి, మొదలకు చేతివృత్తులవారు, కళాకారులకు పరికరాల కోసం సహాకారన్ని అందించ డం జరుగుతుందని తెలిపారు. వంశపారంపర్యంగా కొనసాగుతున్న వృత్తులపై జీవిస్తున్న వారికి పియం విశ్వకర్మ యోజన పథకం ద్వారా అర్హులైన వారికి సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు పారిశ్రామిక, పనిముట్ల ట్రైనింగ్ టూల్ కిట్ కొనుగోలు కొరకు 15వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తా రని తెలిపారు. 5 శాతం వడ్డీకే 3 లక్షల ఎంటర్ ప్రైజెస్ డెవలప్ మెంట్ లోన్ ను రెండు విడతలుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలపై ప్రతినెల 100 ట్రాన్సెక్షన్ కు ఒకరూపాయి చొప్పున ఇన్ సెంట్ లభిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు కానున్న కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆధార్, రేషన్ కార్డు, పాన్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలను సమర్పించి దరఖాస్తులు చేసుకోవచ్చని, దీనికి 18 సంవత్స రాలు నిండిన యువతి, యువకులు అర్హులని పేర్కొన్నారు. పిఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అవగాహన కోసం వివిధ కులాల చేతి కుల వృత్తిదారులకు అవగాహన కల్పించేందుకు తొందర్లోనే మండల కేంద్రంలో గ్రామ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## రక్త దానం మానవత్వానికి ప్రతీక - మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

### - తలస్సేమియా బాధితుల కోసం ఉత్సాహంగా రక్తదానం చేసిన యువత




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బ్రదర్ షఫీ అన్నారు."హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్" (ఆరోగ్యకరమైన జీవితం నా జన్మ హక్కు) సంస్థ జిల్లా ప్రతినిధి, ఎనజిక్, కెంగేన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శాలీఖాన్ వీధిలో సీపీఐ కార్యాలయం వద్ద తలస్సేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం రక్తం అవసరమయ్యే తలస్సేమియా బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. పుట్టుకతోనే ఈ వ్యాధి వారిన పడే వ్యాధి గ్రస్తులకు ప్రతి నెలా రెండు సార్లు రక్తం మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ప్రజల్లో ఉన్న మానవత్వానికి ప్రతీక అన్నారు. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులపై తమ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూన్నామన్నారు. హైదరాబాదు నుంచి క్రమమ్గా తమ కార్యక్రమాలను అన్ని జిల్లాలకు విస్తరిస్తున్నామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యంగా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకరమైన ఆహారం, తాగు నీరు, వాతావరణం, ఫిజికల్ హెల్త్, మెంటల్ హెల్త్, సోషియల్, ఫ్యామిలి రిలేషన్షిప్స్ పై తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తలస్సేమియా మధితుల కోసం జిల్లా కేంద్రంలో రక్తాదన శిబిరం ఏర్పాటు చేసిన సంస్థ జిల్లా ప్రతినిధి ఫక్రుద్దీన్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు ప్రముఖ వైద్యులు నవీన్ కుమార్, చక్రధర్ రెడ్డిలు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకుడు ఆనంద్ జి, టీఆరెస్ నాయకుడు కరణ్ లాల్, దర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస పద్మావతి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

### - ప్రాక్టికల్స్ పేరుతో వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలి - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా నోడల్ అధికారికి వెంకట్ రమణకీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్స్ పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన యజమాన్యం కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాలేజీలు సిండికేట్గా ఏర్పడి విద్యార్థులతో వేలకు వేలు వసూలు చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ 1000 ఇవ్వకుంటే ప్రాక్టికల్ ఎగ్జామ్‌లో ఫెయిల్ చేస్తామని భయపెడుతున్నారని వసూలు చేసిన డబ్బులు వెంటనే విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస పద్మావతి కళాశాలకు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేదని ఫైర్ అనుమతులు లేవని వెంటనే. జిల్లా నోడల్ అధికారి స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బక్క కృష్ణ భీమయ్య జమదగ్ని అంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 ఫిబ్రవరి 2024

## సమస్యల వలయంగా యూనివర్సిటీ కేంద్రం

### - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** యూనివర్సిటీ కేంద్రం సమస్యల వలయంగా మారిందని సమస్యలు తీర్చాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీష్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 తేదీన విద్యారంగ సమస్యలపై చలో పాలమూరు యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమం చేయడం జరిగిందని యూనివర్సిటీ కేంద్రం సమస్యలను పరిష్కరించాలని వీసీని డిమాండ్ చేస్తే విద్యార్థి పరిషత్ పై లేనిపోని మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని, సెమిస్టర్ పరీక్ష ఫీజు ,కోర్స్ ఫీజులు తక్కువ చేయాలని, యూనివర్సిటీలో హాస్టల్లో వసతులు మెరుగుపరచాలని అడగటం తప్పా అని ఆయన ప్రశ్నించారు. రండి హాస్టల్ సందర్శించడానికి మేము సిద్ధం మాతో పాటు మీరు రావడానికి సిద్ధమా, డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు మొదటగా ప్రమోట్ అని వచ్చి, తర్వాత డిటెండ్ అని రావడం నిజం కాదా అని, అడ్మిషన్ ఫీజులు పేరిట డిగ్రీ విద్యార్థులతో ప్రతి సంవత్సరం వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం నిజం కదా, రీవాల్యుయేషన్ ఫీజులు కట్టించుకుంటున్నారు గాని సరైన సమయానికి ఫలితాలను విడుదల చేస్తున్నారా, విద్యార్థి సమస్యలపై ప్రశ్నిస్తే విద్యార్థి పరిషత్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ డిమాండ్ లను నెల రోజుల్లోగా నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ ఇంతకంటే పెద్ద ఎత్తున వేల మంది విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడి చేయడానికి వెనకడుగు వెయ్యదన్నారు. ఖబర్దార్ వీసీ ఏబీవీపీ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూనే వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ, కేదారనాథ్, కార్తీక్, నితిన్, మనోజ్, అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య బుదవారం సెక్రటేరియట్‌లో కలిశారు. గద్వాల అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటును అందించాలని కోరారు. గద్వాల అభివృద్ధిలో ముందుండి నడిపిస్తారని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## అయిజ పశువుల సంత కారణంగా రోడ్డు అడ్డంగా వాహనాలు

### : ఇబ్బంది పడుతున్న ఏక్లాస్పురం గ్రామ వాహనదారులు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణ పరిధిలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న పశువుల సంత కారణంగా ఏ క్లాస్ పురం గ్రామ ప్రధాన రహదారి పైన కిలోమీటర్లు వెంబడి సంతకు వచ్చిన రైతులు తమ వాహనాలను అడ్డదిడ్డంగా ఆపి వెళుతున్నారు ఈ వాహనాల వలన దారి గుండా వెళ్లే ఎక్లాస్పురం గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు రోడ్డు దాటి అటు సైడ్ గ్రామానికి వెళ్లే పరిస్థితి లేకుండా శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయము నుండి ఈద్గా దర్గా వరకు ఫుల్లుగా బ్లాక్ చేసేసి ఉంచుతున్నారు. దీనివలన ఆ దారి గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా కొన్నిసార్లు యాక్సిడెంట్లు అయిన సందర్భాలు ఉన్నాయి కాబట్టి అధికారులు స్పందించి రోడ్డుపైన వాహనాలు నిలిపే వారికి అవగాహన కల్పించి పశువుల సంత కొరకు ప్రత్యేకంగా వాహనాల పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసి ఆ స్థలంలోనే వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని మున్సిపాలిటీ అధికారులను పట్టణ అధికారులను హెచ్చరిస్తూ వాహనదారులు కోరారు.

## రైతులకు తక్షణమే వరి ధాన్యం అమ్మిన రూపాయలు ఇవ్వాలి

### - జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రైతులకు తక్షణమే వడ్లు అమ్మిన రూపాయలు ఇవ్వాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు సుమారు 6 నెలల పాటు కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాలో డిసెంబర్ నెలలో సుమారు 900 మంది రైతులు వరి ధాన్యం అమ్మిన నేటి వరకు 11 కోట్ల రూపాయలు అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు నేటి వరకు అకౌంట్లో డబ్బులు పడలేదని, ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు న్యాయం చేస్తామని మాటల వరకే పరిమితం కానీ ఆచరణలో మాత్రం లేకపోవడం రైతులు ఎంతో కష్టపడి శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే చాలామంది రైతులు అప్పులపాలు అయ్యారని, గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మిగతా రైతులు బ్యాంకుల్లో డిఫాల్ట్ అయ్యాయన్నారు. బ్యాంకుల్లో అప్పులు పుట్టక బ్యాంకు వారు అప్పులు ఇవ్వక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర వడ్డీకి తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టి పండిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇచ్చి రెండు నెలలు దాటిన నేటి వరకు రైతులకు రూపాయలు రాక ప్రైవేటు వ్యాపారస్తులు వారికి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడే పరిస్థితిలో ఏర్పడ్డాయన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తక్షణమే స్పందించి అతి త్వరలో రైతులకు వచ్చే 11 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో రైతులను పెద్ద ఎత్తున సమకూర్చి ధర్నా కార్యక్రమం చేస్తామని, అదేవిధంగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిందని, ఇది కూడా తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వం పై రైతులు తిరగబడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్రాంరెడ్డి, అనిల్, చంద్రయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మొండి వైఖరిని ఖండించండి - రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు




**పాలమూరు మేజర్‌న్యూస్:** కేరళ ప్రభుత్వం పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు అన్నారు. కేరళ ప్రభుత్వం పట్ల బిజెపి అనుసరిస్తున్న వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మోతినగర్ చౌరస్తా వద్ద జరిగిన నిరసనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని,ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వా లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. దేశానికే పరిపాలనలో ఆదర్శంగా ఉన్న కేరళ ప్రభుత్వంపై బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో మితిమీరిన రాజకీయ జోక్యం, వివక్ష పూరితంగా వ్యవహ రించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దుర్మార్గాలపై తమిళ్నాడు, కేరళ, కర్ణాటక, ఢిల్లీ ముఖ్యమంత్రులు ధర్నా చేస్తున్నారని గుర్తు చేశారు. కోవిడ్ విపత్తును సమర్థంగా ఎదుర్కొన్న కేరళ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించకుండా మొండి చేయి చూపి, అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. కేరళలో ఆర్థిక సంక్షోభం సృష్టించి ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఐక్యంగా ఎదిరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ నాయకులు చంద్రకాంత్, కృష్ణయ్య, వెంకట్రాములు, కేశవులు, మశయ్య,నర్సిములు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలు ఎంతో ముఖ్యం...

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ - క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించిన క్రీడాకారుడికి 5000 అందజేత



**బాలానగర్ మేజర్ న్యూస్ :** నేటి యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలో పెద్దయ్య పల్లి గ్రామ శివారులో జడ్చర్ల నియోజకవర్గ స్థాయి సేవాలాల్ మహారాజ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 లో భాగంగా చెన్నంగుల గడ్డ తండా మరియు తిరుమలయ కుంట తండా మధ్య జరిగిన క్రికెట్ పోటీలో హ్యాట్రిక్ సాధించిన తిరుమలయ కుంట తాండకు చెందిన క్రీడాకారుడు రాముకి అభినందించి మామిడి గుట్ట శంకర్‌నాయక్ 5000 రూపాయలను అందించారు. క్రీడాకారులకు కరచలనం చేసి ప్రోత్సహించారు ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ క్రీడల పట్ల యువత మంచి క్రేజ్ సంపాదించుకుంటుందని చెప్పారు క్రీడల వల్ల శారీరక మానసిక బలం ఆత్మస్థైర్యం పెంపొందుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ కే రమేష్ నాయక్, రాము నాయక్, అరుణ్ నాయక్, పెంట్య నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, గోవింద్ నాయక్, నార్యా నాయక్, రవీందర్ నాయక్, వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంధుల పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో అంధుల పాఠశాలలో అంభవాని దేవస్థాన స్వాముల అధర్వంలో జనహృదయ నేత మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ జన్మదినం సందర్భంగా పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్టింగ్ చేయించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అనంతరం వారి చేతుల మీదుగా చిన్నరులకు అల్పాహారం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఉన్నత పదవులు చేపట్టాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ మీ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మీ తల్లిదండ్రులకు మరియు మీ ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చిన్నరులకు తెలిపారు. అంధుల పాఠశాలకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎన్.బి మురళి శ్రీను నాగరాజు శ్రీమన్నారాయణ మహేష్ నరహరి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేణు జమ్మన్న కమ్మరిరాము పెయింటర్ రాము గోనెగండ్ల జగదీష్ మేదరి శివ శంకర్ గాంధీ వీరేష్ నర్సింహా వినోద్ రిజ్వన్ మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ కలెక్టర్‌తో చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ రవి నాయక్ ని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా కలసిన నూతన వర్తక సంఘం సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని ఇటీవల వర్తక సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన పాలది సుమన్ , సంఘం సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా వ్యాపారం చేసుకొనే ప్రతి ఒక్కరికీ నా సహకారం ఉంటుందని, వివాద రహితంగా సంఘాన్ని నడిపించి అందరి మన్ననలు అందుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, వర్తక సంఘం నాయకులు విష్ణు, మహేష్, హరికృష్ణ, ప్రశాంత్, శ్రీకాంత్ బి.ఆర్. యస్ నాయకులు జాత్రు నాయక్, బీచుపల్లి యాదవ్, జోహెబ్, చిట్యాల రాము, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ పరీక్ష ప్యాడ్స్ లు పంపిణీ



**వెల్దండ:** మండల పరిధిలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థినిలకు కేబిఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆర్ఎంపీ డాక్టర్ మల్లేష్ సమకూర్చిన పెన్నులు, ప్యాడ్స్, పెన్సిల్లు, తదితర వస్తువులను ఇన్చార్జి ఎంఈఓ శంకర్ నాయక్ చేతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పదవ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు రాబోయే పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, అదేవిధంగా మంచి ఫలితాలను తీసుకొచ్చి కని పెంచిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు సూచించారు. కేబిఎస్ ట్రస్ట్ చైర్మన్, ఆర్ఎంపీ డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో వస్తే రూ.10 వేలు, గ్రామస్థాయిలో ప్రథమ స్థానం వస్తే రూ.5 వేల నగదు రూపంలో అందిస్తానని విద్యార్థులతో సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, తౌరియా నాయక్, బాలాజీ, అరుణ, గ్రామస్తులు షాంపూరి అల్లాజి, ఉడుతల అలాజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ పరిధిలో గురువారం రోజున ఎదురెదురుగా బైకులు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో జమ్మన్న గౌడు లింగాపురం గ్రామము గోవింద గౌడ్ పత్తికొండ కు చెందిన వ్యక్తులు తీవ్రంగా గాయపడటంతో 108 సిబ్బందికి సమాచారం అందడంతో వారిని తీసుకొని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించారు సంఘటన స్థలంలో లభించిన బాధితుల వస్తువులు నగదు 80000 సెల్ ఫోన్లు 108 సిబ్బంది ఇబ్రాయిల్ శ్రీధర్ తమ ఉదారత స్వభావంతో నిజాయితీగా వారి బంధువులకు ఇవ్వడం జరిగినది. ఈ విషయం తెలిసిన వారు బంధువులు 108 సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సంఘటనలు చూసినప్పుడే మనుషుల్లో ఇంకా మానవత్వం మిగిలి ఉందని వారు వీరిని కొనియాడారు.

# వెల్లుల్లికి పెరిగిన డిమాండ్ సామాన్యులకు చుక్కలు



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వేసవికాలం రాకముందే నిత్యావసరాల ధరలు మంటెక్కిస్తున్నాయి. రేట్లు ఆకాశాన్ని తాకడంతో సామాన్యుల జేబులు ఖాళీ అవుతున్నాయి. కొద్ది నెలల కిందట కొండెక్కిన ఉల్లి, టమాటా ధరలు దిగి వచ్చాయి. అయితే, ప్రస్తుతం వెల్లుల్లి మాత్రం జనాలకు చుక్కలు చూపిస్తోంది. నిత్యం వంటల్లో అల్లం, వెల్లుల్లి తప్పనిసరి. లేదంటే ఆ కూర రుచిగా ఉండదు. కానీ, ప్రస్తుతం వెల్లుల్లి కిలో 500పై మాటే పలుకుతోంది. దీంతో వంట గది నుంచి వెల్లుల్లి మాయమయ్యే పరిస్థితి నెలకుంది. రెండు వారాల్లో ధరలు రెట్టింపయ్యాయి. వాస్తవానికి గతేడాది నవంబరు మధ్య నుంచి దేశవ్యాప్తంగా వెల్లుల్లి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. డిసెంబరులో రిటైల్ మార్కెట్లలో వెల్లుల్లి కిలో 350 నుంచి 400 ఉండగా హెూల్ సేల్ మార్కెట్‌లో అత్యంత నాణ్యమైన వెల్లుల్లి 250 పలికింది. కానీ, ప్రస్తుతం ఇది మరింత పెరిగి. ఏకంగా కిలో 500 కి ఎగబాకింది. వెల్లుల్లి దిగుబడి తగ్గడంతో మార్కెట్లలోకి సరఫరా అంతంతమాత్రంగా ఉంది. డిమాండ్‌కు తగిన సప్లై లేకపోవడంతో వెల్లుల్లి ధర పెరుగుతోంది.వెల్లుల్లి సాగు ఖరీఫ్, రబీ సీజన్లలో జరుగుతుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో జూలైలో వేసిన పంట దెబ్బతిందని వ్యాపారులు తెలిపారు. భారత్‌లోని మొత్తం వెల్లుల్లి ఉత్పత్తిలో దాదాపు 40% వాటా మహారాష్ట్రదే. ప్రస్తుతం పాత స్టాక్ అరకొరగా అందుబాటులో ఉండగా కొత్త పంట కోసం రెండు నెలలు నిరీక్షణ తప్పదు. దీంతో అప్పటి వరకూ ధరలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని హెూల్ సేల్ వ్యాపారాలు అంటున్నారు. అయితే అసలు కారణం మాత్రం వేరే ఉందని టాక్ వినబడుతుంది. ఇప్పుడు పెళ్లిళ్లు రంజాన్ మాసం ఉండడంతో ఈ డిమాండ్ బాగా పెరిగిందని దీనికి తోడు పంట పండించే రైతులు రెండు నెలలు ఆలస్యంగా మార్కెట్లోకి పంట వచ్చేలా ప్లాన్ చేసి డిమాండ్ క్రియేట్ చేశారని కొందరి మాట.రెండు నెలల ఆలస్యంగా మార్కెట్ లోకి వెల్లుల్లి పంట రావడంతో పంట కి మార్కెట్ లో డిమాండ్ పెరుగుతుంది. దాని ద్వారా పండించిన రైతులకు డిమండ్ వల్ల లాభాలు పెరుగుతాయని.. అందుకోసమే ఇలా కృత్రిమ డిమాండ్ వచ్చింది. అని కొందరి మాట. ఏది ఏమైనా వెల్లుల్లి ధరలు తగ్గాలంటే మాత్రం రెండు నెలల వరకు వెయిట్ చేయక తప్పదు.

## ఛలో నల్లగొండ పోస్టర్ ఆవిష్కరణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బి.ఆర్. యస్ ఛలో నల్లగొండ పోస్టర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ విడుదల చేశారు. కృష్ణా జలాలలో తెలంగాణ హక్కుల కోసం బి.ఆర్. యస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాగు నీరు ప్రయోజనాలను కాపాడుకోవటానికి ఏర్పడిందని కె.సి.ఆర్ 10 ఏండ్లలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడారని, కాంగ్రెస్ పార్టీ వచ్చిన 2నెలల్లోనే ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా రివర్ బోర్డ్ కు అప్పజెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన దుయ్యబట్టారు. కృష్ణా జలాలలో మన హక్కుల కోసం నల్గొండలో బి.ఆర్. యస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ప్రజలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పరంజ్యోతి, నందిమల్ల రమేష్, ఉంగ్లం తిరుమల్ , స్టార్ రహీమ్, సూర్య వంశం గిరి, కార్తిక్ పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - అదనపు కలెక్టర్ మయంకు మిట్టల్



**నారాయణపేటమేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. గురువారం మక్తల్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలు పాటించాలన్నారు. మక్తల్ నియోజకవర్గంలో డబలు ఓటర్లను గుర్తించి ముందు ఓటర్లు డేట్ అఫ్ బర్త్ చూడాలన్నారు. సమావేశంలో తాసిల్దార్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చేజారి చేయబడింది.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పాటించండి - అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ధరించి జాగ్రత్త పాటించాలని అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపారు. గురువారం రోజు అల్లంపూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ప్రజలకు హెల్మెట్ పై మద్యంపై రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఏ నాగరాజు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డుపై వాహనాన్ని నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని అలాగే వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించకుండా తప్పనిసరిగా తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలని అన్నారు. ఎవరైనా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించని సందర్భంలో వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క వాహనదారుడు తగు జాగ్రత్తలు పాటించి హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనమును నడపాలని కుటుంబ సభ్యులు కుటుంబ యజమానిపై ఆధారపడి ఉంటారని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సూచించారు. వాహనం నడిపే వాహనదారుడు హెల్మెట్ ధరించని సందర్భంలో జరగరాని సంఘటన జరిగినచో కుటుంబం రోడ్డు పాలు అవుతుందని ఈ విషయం ప్రతి వాహనదారుడు దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని నడిపే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు కోరారు. అలాగే ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపే ముందు అనేక సంఘటనలు జరగకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ ఏ నాగరాజు ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో అల్లంపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్సైనీ సన్మానించినా బీజేపీ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలానికి ఇటీవలే కొత్తగా వచ్చిన ఎస్సై తిరుపతి రెడ్డి నీ బీజేపీ నాయకులు గురువారం శాలువాతో సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు ఎస్సై మాట్లాడుతూ మండల లో శాంతి భద్రతల విషయంలో తమ వంతు సహాయం అందిస్తామని,ప్రజల సత్వర న్యాయం జరిగే విధంగా ఎల్లపుడూ అందుబాటులో ఉండేతట్టా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా అధ్యక్షులు డి నారాయణ, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ , సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి
## - నూతన ఎస్సై జగన్మోహన్



**లింగాల, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని లింగాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై జగన్మోహన్ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత పనిచేస్తున్న జగన్మోహన్ బదిలీపై లింగాల రాగా, ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాస్ వనపర్తి జిల్లాకు వీఆర్ మగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం అధికారులు, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ఎస్సై శ్రీనివాసులకు వీడ్కోలు, నూతన ఎస్సై జగన్మోహన్ లకు స్వాగతం పలుకుతూ వారిని సన్మానించారు.

## ఇటిక్యాల నూతన ఎస్సై కి సన్మానం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎస్సైగా వి వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు గతంలో వి వెంకటేష్ గద్వాల జిల్లాలోని కేటి దొడ్డి మండలంలో విధులు నిర్వహించడం జరిగింది. అనంతరం ఇటిక్యాల మండలానికి బదిలీపై వచ్చారు ఈయన 2014లో ఎస్సై భర్తీ కావడం జరిగింది. గతంలో గల ఎస్సై అశోక్ బాబు జడ్చర్లకు బదిలీపై వెళ్లడం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు నియమాలు తప్పకుండా పాటించాలని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వహించాలని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఎస్సైని సన్మానించిన వారు రఫీ ఇబ్రహీం కిరణ్ కుమార్ రెడ్డి రాముడు అమర్ నాయక్ మంద రాముడు లక్ష్మీనారాయణ శేషన్న శంకర్ రెడ్డి ఉన్నారు.

## ఉండవెల్లి నూతన ఎస్సైగా కే శ్రీనివాసులు



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బుధవారం శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు శాంతినగర్, ముసాపేట్ ఉన్న అయన బదిలీల్లో భాగంగా ఉండవెల్లి మండలంకు ఎస్సైగా బదిలీ అయ్యారు. ఎస్సైగా ఉన్న బాలరాజు నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలానికి కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి వివరించాలి

## - బిజెపి జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దిరాజు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి వివరించాలని బిజెపి జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దిరాజు లు పేర్కొన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు,కంద్రీయ తండ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ అధ్యక్షతన గావ్ చలో అభియాన్( పల్లెకు పోదాం) యోజన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గావ్ చలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ.... బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వనపర్తి మండలంలో రేపటి నుండి గావ్ చలో ( పల్లెకు పోదాం) అభియాన్ ప్రారంభం కానున్నదని, 26 గ్రామాల్లో జిల్లా, మండల నాయకులు 24 గంటలు ప్రవాసి కార్యకర్తగా వెల్లనున్నారని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో జాతీయ , రాష్ట్ర స్థాయిలో సాధించిన విజయాలను గ్రామ నాయకులతో కలిసి ప్రజల్లోకి వెళ్లి 500 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని మోది కృషితో పున ప్రతిష్ట జరిగిన విషయం, పాకిస్తాన్ టెర్రరిస్ట్ బాంబుదాడులతో అశాంతికి నిలువైన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుతో , రాష్ట్రంలో శాంతి ప్రగతి స్థాపన, 150 పైగా ప్రపంచ దేశాలు పాల్గొన్న జీ 20 కూటమి సమావేశం జమ్మూ కాశ్మీర్లో విజయవంతంగా నిర్వహణ, చంద్రయాన్ 2 ఆదిత్య 1 మంగల్ యాన్, గగన్ యాన్ లాంటి అంతరిక్ష అద్భుతాలు, నారీశక్తివంతం అభియాన్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, స్వచ్ఛభారత్ ద్వారా 11 కోట్ల టాయిలెట్ల నిర్మాణం, డిజిటల్ పేమెంట్లు కోవిడ్ నిర్వహణ యోగ ద్వారా ప్రపంచానికి ప్రేరణగా నిలిచామని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది అన్నదాతలకు పీఎం కిసాన్ సమ్మా న్ నిధి ద్వారా రూ.6వేలు, 29 లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్యానికి భరోసా, 18.75 మహిళా మణులకు ఉజ్వల పథకం, 4,500 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, 4200 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు, రాష్ట్రానికి 3 సెమీ సూపర్ స్పీడ్ వందే భారత రైళ్లు, రాష్ట్ర రాజధానిలో రీజనల్ రింగ్ రోడ్, రీజినల్ రైల్ రింగ్ రోడ్ ప్రాజెక్టులకు కేంద్ర నిధులు, జాతీయస్థాయి ఆసుపత్రి బీబీనగర్ లో ఎయిమ్స్, ములుగు లో సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, దశాబ్దాలుగా పసుపు రైతుల చిరకాల వాంఛ, నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు, రైల్వే వేగన్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ ఫ్యాక్టరీ, కర్ణాటక రాష్ట్రం హసన్ నుండి చర్లపల్లి వరకు ఎల్పిజి గ్యాస్ పైప్ లైన్, ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, భద్రాచలం అలంపూర్ రామప్ప దేవాలయాలకు ప్రసాద్ స్కీం ద్వారా వందలాది కోట్ల నిధులు, 2023 నుంచి 2029 వరకు 80 లక్షల పేదలకు ఉచిత బియ్యం పంపిణీ, 60 లక్షల మంది వ్యాపారులు ముద్ర లోన్ తో స్వయం సాధికారత పొందడం, రాష్ట్రంలోని 14 రకాల చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా మూడు లక్షల లోను సమకూర్చడం వంటి అనేక విషయాలను ప్రవాసి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మరొక్కసారి మోదీ ప్రభుత్వాన్ని దీవించాల్సిందిగా ప్రజలను ఉత్తేజవంతులను చేయాల్సిన బాధ్యత ప్రవాసి కార్యకర్తగా వెళ్లే నాయకులపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి,పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గావ్ చలో అభియాన్ జిల్లా కోకన్వీనర్ పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, జల్లి నరసింహ, ఉపాధ్యక్షులు రాజేష్ శెట్టి, కాటమోని శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాకిటి సుదర్శన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బాలరాజు, యువ మోర్చా అధ్యక్షులు అంజి, బూత్ కమిటీ అధ్యక్షులు చిలుక నవీన్ సాగర్ మెడమోని కుమార్, లక్ష్మారెడ్డి, శివ, జైపాల్ రెడ్డి, సాతర్ల మల్లేష్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా పౌరసంబంధాల శాఖ నూతన అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలను చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న జై కిరణ్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఇన్చార్జి డిపిఆర్ఓ సీతారాం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇప్పటివరకు నాగర్ కర్నూలు జిల్లా ఇంచార్జ్ పౌర సంబంధాల అధికారిగా పనిచేసిన పి సీతారాం బాధ్యతలను అప్పగించి నాగర్ కర్నూలు జిల్లా అదనపు బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిపిఆర్ఓ సీతారాం ను శాలువా పూల మొక్కలతో సత్కరించారు. ఏపీఆర్ఓ టి యాదగిరి, కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, వెంకటయ్య, పాష అను తరుణ్ శ్రీనివాసులు ఎల్లయ్య చేన్నమ్మలు స్వాగతం పలికిన సన్మానించిన కార్యక్రమంలో ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి : ఎస్సై ఎస్ఎం నవీద్





**కృష్ణ మేజర్ న్యూస్ :** రహదారి భద్రత నియమాలను వాహనదారులు తప్పకుండా పాటించాలని ఎస్సై ఎస్ఎం నవీద్ సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని టైరోడ్ చౌరస్తాలో ఎస్ఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా, అతివేగంగా ,నడపరాదని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,మద్యం సేవించి నడపడం చట్ట రిత్యా నేరమని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శిక్ష తప్పదని హెచ్చరించారు. అలాగే పెండింగ్ చలాన్ ఉన్న వాహనాలకు ఫిబ్రవరి 15వ తేదీ వరకు డిస్కౌంట్ ఆఫర్లు ఉన్నందున ప్రతి ఒక వాహనదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోడ్డు మీద వాహనాలు వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని, రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని వాహనాదారులకు ఎస్ఐ సూచించారు.

## మున్సిపల్ చైర్మన్‌కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గట్టు సర్పంచుల సంఘం అధ్యక్షులు హనుమంత్ నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని చైర్మన్ గారి స్వగృహం నందు గురువారం జనహృదయ నేత మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ కి జన్మదినం సందర్భంగా వారికీ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్టింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గట్టు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంత్ నాయుడు. ఈ కార్యక్రమంలో బోయ జమ్మన్న అయ్యప్ప డిజిటల్ రాము %డ% సిద్దు పెయింటర్ రాము చిన్న నరసింహులు కామేష్ కమ్మరి రాములు గాంధీ  తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**లింగాల ,మేజర్ న్యూస్:** నూతనంగా లింగాల పోలీస్ స్టేషన్ ఎస్సైగా విచ్చేసిన ఎస్ఐ జగన్మోహన్ కు కాంగ్రెస్ శ్రేణులు పోలీస్ స్టేషన్లో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో యువత ముందుండాలని, ప్రజలను చైతన్యవంతులను చేసినప్పుడే నేరాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు పూజారి భాస్కర్, శివ, హరితేజ గౌడ్, కృష్ణమోహన్ మండల ఎస్టీ సెల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ను గురువారం పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి పోలీస్ శాఖపరమైన సేవలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్ ఐ శివకుమార్ మాట్లాడుతూ... మండల ప్రజలు, నాయకుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు. ఎస్ ఐ ని సన్మానించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జగత్‌పల్లి గట్టు యాదవ్, అల్వాల, చిన్నమందడి మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి , శేషు యాదవ్, ఉన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ





**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పర్దీపురం సమీపంలోని దర్గా దగ్గర రెండు బైకులు ఒకదానికొకటి ఎదురుగా బలంగా ఢీకొనగా రెండు బైకులకు సంబంధించిన వాహనదారులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన తోటి వాహనదారులు వెంటనే 108 కి సమాచారం అందించగా వారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. దయచేసి వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్నారు.

## పిల్లలను తీసుకెళుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం నిజం కాదు

### - జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా లోని పలు వాట్సప్ గ్రూప్ లలో గత రెండు రోజుల నుండి ప్రచారం అవుతున్న అంశం వేరే రాష్ట్రాలకు చెందిన వారు మన జిల్లా లోని గ్రామాలలో, పట్టణాల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకెల్లుతున్నారన్న ఫోటోలు, వీడియోలు పోస్టు చేస్తున్న ప్రచారం నిజం కాదని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఎక్కడో ఏ విషయం లో జరిగిన వీడియోస్, ఫోటోలను జిల్లా లోని పలు వాట్సప్ గ్రూప్ లలో పోస్ట్ చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేయద్దని , సోషల్ మీడియా పై పోలీస్ సోషల్ మీడియా విభాగం ప్రత్యేక నిఘా ఉంచిందన్న విషయాన్ని గమనించాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అంశం గురించి జిల్లా లో గ్యాంగ్ తిరుగుతున్నట్లు పోలీసులకు ఎలాంటి సమాచారం గాని, ఆధారాలు గానీ లేవు అన్నారు. రోజు వారిగా జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్ వాహనాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని రహదారులలో, పట్టణాలలో సిసి కెమెరాలతో నిఘా ఉంచబడిందన్నారు. రాత్రి సమయాలలో స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు పెట్రోలింగ్ వాహనాలతో పటిష్టమైన నిఘాలో పెట్టామన్నారు. సోషల్ మీడియా లో వస్తున్న పుకార్లు నిజం కాదని, వాటిని ఎవ్వరు నమ్మొద్దన్నారు. ఇలాంటివి ఏమైనా తమ గ్రామాలలో జరిగితే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ -1 00 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ వారు వాస్తవాలను విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారు ఎవరు జిల్లాలో తిరగడం లేదన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పుకార్లను పోస్ట్ చేసిన వారిపై కూడా పోలీస్ సోషల్ మీడియా విభాగం ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## గృహజ్యోతి ఉచిత 200 యూనిట్ల విద్యుత్ వినియోగదారులు ఇలా చేయండి

### - ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందివ్వాలనే ఉద్దేశంతో(ఆరు) పథకాలలో భాగంగా మహిళలకు ఉచితబస్సు, ఆరోగ్య శ్రీ పథకాలుమొదలుపెట్టి విజయవంతమైననేపథ్యంలో%ూ% మరో రెండు పథకాలైన గృహ జ్యోతి విచితవిద్యుత్(200 )యూనిట్లు వరకు ప్రతి ఇంట ఉచిత విద్యుత్తు అమలు చెయ్యాలనే ఉద్దేశంలో భాగంగా మన ఇంటికి వచ్చి విద్యుత్ మీటర్ బిల్లు తీసే వారికి కొత్త సాఫ్ట్వేర్ ఇచ్చిపంపడంజరిగిందని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ ఆయామండలాల ,గ్రామాలవిద్యుత్,అధికారులకు తెలియజేశారు. అయితే వచ్చిన సిబ్బందికి ప్రజలు వారి ఆధార్ కార్డు, బియ్యం కార్డు, సెల్ నంబర్లను వారికి చెబితే వారు సిస్టంలో అప్లోడ్ చేస్తారు.అయితే ఆ సమయంలో ప్రజలు వారి వారి ఇండ్ల దగ్గర ఉండకపోతే వారి ఆధార్ కార్డు, బియ్యం కార్డు, సెల్ నంబర్లను ఒక పేపర్ పై రాసి మీటర్ పైన కానీ, మీటర్  కింద కానీ అతికించిన ఎడల తమ సిబ్బంది వచ్చి ఆ వివరాలనుసరిచూసుకొని, సిస్టంలో అప్లోడ్ చేసి ప్రజలకు సహకరిస్తారని, కావునవిద్యుత్, వినియోదారులు కూడా వారి వివరాలను సర్వీస్ నెంబర్,కుఅనుసంధానం చేయడానికి సహకరించగలరని విద్యుత్ ఏ డి ఈ సయ్యద్ చిన్న మక్బుల్ పత్రికాపరంగాతెలియజేశారు.

## బీసీలకే ఎంపీ సీట్లు  కేటాయించాలి : బీసీ నేత నడిమింటి శ్రీనివాసులు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకే అధిక ఎంపీ సీట్లు కేటాయించాలని అఖిలభారత రజక రిజిస్ట్రేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో గురువారం బీసీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకే అధిక ఎంపీ సీట్లు కేటాయించాలని ఏ పార్టీ బీసీలను పట్టించుకోకపోయినా చిన్న చూపు చూచిన రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఒకవేళ బీసీలకు ఎంపీ సీట్లు కేటాయించకపోతే బలమైన బీసీ నాయకుల్ని తెలంగాణ రాష్ట్రంలో అన్ని లోక్ సభ స్థానాల్లో పోటీ చేయిస్తామన్నారు తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం బీసీల ఉన్నారని బీసీలకు సరైన న్యాయం జరగాలంటే బీసీ నాయకులే ఎంపీలు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మహాసభ జిల్లా కన్వీనర్ కంచనపల్లి చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సున్నపు లక్ష్మయ్య, జగ్గం సత్యం, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జింకల వెంకటయ్య, గుల్ల శేఖర్, ముదిరాజ్ సంఘం కార్యదర్శి కొత్త లింగం, గొల్లపల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

### - నాలుగవ  తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి - ఎంపీడీవో కి వినతి పత్రం



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్లలో పనిచేస్తున్నటువంటి 60 వేల మంది కార్మికులను పర్మినెంట్ చేయాలి. గ్రామపంచాయతీ వర్కర్స్ అయినా కారోబార్, బిల్ కలెక్టర్, స్వీపర్స్, వాటర్ మెన్, డ్రైవర్స్, లా సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించిన గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పట్టించుకోలేదు.రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలపాటు గ్రామపంచాయతీ వర్కర్లు తమ విధులు విడిచిపెట్టి సమ్మె చేసిన గత ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్లకు ఎలాంటి న్యాయం చేయలేదు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంపై గ్రామపంచాయతీ వర్కర్లకు ఎన్నో ఆశలు ఉన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ వర్కర్లందర్నీ కూడా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. డిమాండ్స్ : 1) గ్రామపంచాయతీ వర్కర్ లో పనిచేసిన సిబ్బందిని మొత్తం చేయాలి 2) పి ఆర్ సి లో నియమించిన మినిమం బేసిక్ వేతనాన్ని చెల్లించాలి, జీవో నెంబర్ 60 ప్రకారం స్విపుర్లకు 15600 జీతం ఇవ్వాలి బిల్ కలెక్టర్లకు కారోబార్లకు 19500 అలాగే కంప్యూటర్ ఆపరేటర్లకు 22, 750 వేతనం ఇవ్వాలి 3) గ్రామపంచాయతీ వేతనాల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేయాలి ఆ గ్రాంటు ప్రకారమే వేతనాలు ఇవ్వాలి 4) 2011 జనాభ ప్రతిపాదికన కాకుండా పెరుగుతున్న జనాలకు అనుగుణంగా వర్కర్ల సంగే పెంచాలి  5) ప్రతినెల రెగ్యులర్గా వేతనాలు ఇవ్వాలి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి 6) జీవో నెంబర్ 51 రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి వివిధ కేటగిరీలన్ని కొనసాగించాలి 7) కారాబర్ బిల్ కలెక్టర్కు స్పెషల్ స్టేటస్ పెంచాలి వారికి గ్రామపంచాయతీ అసిస్టెంట్ గా నామకరణం చేయాలి 8) ప్రతి ఒక్కరుకు 5 లక్షల బీమా అందించాలి  ప్రమాద బీమా గా 10 లక్షల రూపాయలు దహన సంస్కారాలకు 30 వేలు అందించాలి  9) వయసు మీరిందనే సాకుతో గ్రామపంచాయతీ కార్మికులు మారిస్తే ఆ కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి వారికి బెనిఫిట్ గా 5 లక్షల రూపాయలు ఇవ్వాలి 10) ఏడాదికి మూడు జతల బట్టలు చెప్పులు సబ్బులు నూనెలు ఇవ్వాలి వారికి అలవెన్స్ రూపంలో నగదు చెల్లించాలి  11) పిఎఫ్ ఈఎస్ఐ గ్రేట్యూట్ చట్టాలను అమలు చేయాలి ప్రమాద బీమా కల్పించాలి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి ప్రతి ఆదివారం పండగలు జాతీయ అంతర్జాతీయ సెలవులు దినాలను అమలు చేయాలి  12) కార్మికులను అక్రమ తొలగింపు ఆపాలి  అక్కడక్కడ జరిగే అధికారుల వేధింపులు ఆపాలి లని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు పరశురాముడు, రవి, మదిలేటి,  మహేష్, సుంకన్న, మదిలేటి, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మద్దతు ధర పెంచాలని కేంద్ర మంత్రికి వినతి

### - పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, పి రాములు, పాటిల్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా ను కలిసి ప్రస్తుత ఇన్‌పుట్ ఖర్చుల ఆధారంగా సాధ్యత ధర/ రెవ్యున్యరేటివ్ ధరను సవరించమని అభ్యర్థన. సీఏపీటి ద్వారా సాగు ఖర్చును తిరిగి గణించడం దిగుమతి సుంకం యంత్రాంగాన్ని రూపొందించడం దిగుమతి సుంకాలను తిరిగి విధించడం జాతీయ ఆయిల్‌పామ్ బోర్డు ఏర్పాటు. ఆయిల్‌పామ్ పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, సాగు ఖర్చులు భరించలేక నష్టపోతున్నారని ,ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వయబిలిటీ ధరను సవరించాలని కోరారు. ప్రస్తుతం సాగు ఖర్చు రూ. 18,000/-ఉంది.రైతుల మనోవేదనలను పరిష్కరించడానికి మీరు జోక్యం చేసుకోవాలి అని అన్నారు.రైతుల సమస్యలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కనీస ధరను రూ. 20,000/- చేయడానికి మరియు తెలంగాణలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆయిల్‌పామ్ ఉత్పత్తిదారులకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రజా ప్రతినిధులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలు పాటించాలన్నారు. మక్తల్ నియోజకవర్గంలో డబలు ఓటర్లను గుర్తించి ముందు ఓటర్లు డేట్ అఫ్ బర్త్ చూడాలన్నారు. సమావేశంలో తాహసిల్దార్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి : తహశీల్దార్ మల్లికార్జున రావు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతాయి అని అన్నారు.గురువారం మండల కేంద్రము లోని బస్ స్టాప్ ఆవరణలో చెత్తను శుభ్రం చేయించారు.మురికి కాలువలు పూడ్చి వేయడం లాంటి పనులు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు కృష్ణ వెంకటయ్య రమేష్ తదితరులు ఉన్నారు.

# ఉచిత విద్యుత్ పై సీజీఎం చక్రపాణి పరిశీలన

### - విద్యుత్ మీటర్ల పై బిల్లులు కొడుతున్న వారికి న్యాయం చేయాలి
### - వారికి ఔట్సోర్సింగ్‌గా గుర్తించాలి - విద్యుత్ శాఖ జిల్లా అధ్యక్షుడు శాలన్న



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రతి లబ్ధిదారునికి 200 వరకు ఉచిత విద్యుత్ యూనిట్లను ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ అధికారులు ప్రజలతో ప్రతి ఇంటింటికి వెళ్లి ఏ విధంగా సేవలు చేస్తున్నారో అని గురువారం రోజు విద్యుత్ శాఖ సీజీఎం చక్రపాణి జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా గ్రామాలలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ప్రజలతో కలిసి ప్రజలకు ఇవ్వాల్సిన 200 ఉచిత విద్యుత్ పై తగిన ధ్రువపత్రాలను సేకరించి లబ్ధిదారులకు సరైన సమాధానం తో ఉచిత విద్యుత్ పై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతినెల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మీటర్ల బిల్లులు కొడుతున్న సిబ్బందికి న్యాయం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖ యూనియన్ అధ్యక్షుడు శాలన్న సిజిఎం చక్రపానికి పలు సమస్యలపై విన్నవించారు. జిల్లాలో 12 సంవత్సరాల నుండి ప్రతినెల విద్యుత్ బిల్లులను కొడుతున్న బిల్డర్స్కు ఔట్సోర్సింగ్ కింద వారికి గుర్తించాలని వారికి చాలి చాలని వేతనంతో 2500 కుటుంబాలను పోషించుకుంటున్నారని వెంటనే వారికి ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధుల్లోకి తీసుకోవాలని విద్యుత్ శాఖ సీజీఎం చక్రపానికి జిల్లా అధ్యక్షుడు శాలన్న విన్నవించారు. తెలంగాణలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రతినెల విద్యుత్ బిల్లులను కొడుతున్న బిల్డర్స్కు న్యాయబద్ధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సీజన్ చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉన్న విద్యుత్ ఔట్సోర్సింగ్ కింద న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు శాలన్నకు, విద్యుత్ శాఖ సీజన్ చక్రపాణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ రామకృష్ణ శ్రీధర్ శ్యామ్ నాయుడు రవి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు - ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండన్న యాదవ్



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో మండలంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండన్న యాదవ్ తెలిపారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలో తహసీల్దార్ కిషన్ నాయక్ తో మండలంలోని వివిధ పత్రికల జర్నలిస్టులు ప్రత్యేక సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ సేవలకు గాను తహసీల్దార్ కిషన్ నాయక్‌కు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రశంసపత్రాన్ని అందజేశారు. అందుకుగాను జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం తహసీల్దార్‌తో జర్నలిస్టులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలని కోరారు. అందుకు స్పందించిన తహసీల్దార్ త్వరలోనే ఇండ్ల స్థలాలను గుర్తించి ఎమ్మెల్యేకు నివేదిక అందజేస్తామని తెలిపారు. అంతకుముందు పెద్దమందడి మండల నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ను జర్నలిస్టులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వెంకట్ గౌడ్, బి.రాజు, వివిధ పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, రామ్ నరేష్, పురుషోత్తం యాదవ్, బండి రాజు, నాగరాజు, భాజ శేఖర్, గోపాలకృష్ణ యాదవ్, మన్యం, మల్లేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి - జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా లో నాలుగవ తరగతి పూర్తి చేసి ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లో అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా గురుకుల కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న టిజి సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని , జిల్లా లో గురుకుల ప్రవేశ పరీక్ష రాసే 4172 విద్యార్థుల కోసం 12 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. టిజి సెట్ పరీక్షల ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష వ్రాసిన వారు మెరిట్ ఆధారంగా, తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, మహాత్మ జ్యోతి బాపు లే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతాయని అయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రఘు, గురుకులాల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757